నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023
NIZAMABAD
పేజీలు : 12
PAGES


తెలంగాణ భవన్‌లో మంత్రి వేముల తరపున బీ-ఫామ్‌ను అందుకుంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత


జిల్లా కేంద్రంలో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఇక నామినేషన్లే తరువాయి..

## బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు

- ఉమ్మడి జిల్లాలో తొమ్మిది మందికి అందజేత
- తొలి బీ-ఫామ్ అందుకున్న జీవన్ రెడ్డి
- వేముల తరపున అందుకున్న ఎమ్మెల్సీ కవిత
- ఎన్నికల ఖర్చు కోసం రూ.40 లక్షల చొప్పన చెక్కులు
- కేసీఆర్ తరపున ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ స్వీకరణ


పోచారంశ్రీనివాసరెడ్డి బాన్సువాడ అభ్యర్థి


బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ అభ్యర్థి


జీవన్‌రెడ్డి ఆర్మూర్ అభ్యర్థి


గణేశ్ గుప్తా నిజామాబాద్ అర్బన్


షకీల్ బోధన్ అభ్యర్థి

**బీఆర్ఎస్ పార్టీ** జోరుమీదున్నది. అందరి కన్నా ముందుగా అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఆదివారం 51 మంది అభ్యర్థులకు బీ-ఫామ్‌లు సైతం అందజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు మొదటి విడుతలోనే బీ-ఫామ్‌లు అందుకున్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తరపున ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సీఎం కేసీఆర్ తరపున విప్ గంప గోవర్ధన్ స్వీకరించారు. సెంటిమెంట్‌గా వస్తున్న తొలి బీ-ఫామ్‌ను ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రగతి భవన్‌లో స్వీకరించారు. తెలంగాణ భవన్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, షకీల్, బిగాల గణేశ్ గుప్తా, జాజాల సురేందర్ అందుకున్నారు. అభ్యర్థులకు బీ-ఫామ్‌లతో పాటు ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.40లక్షల చెక్కును అధినేత కేసీఆర్ స్వయంగా అందించారు.

–నిజామాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 3లో

# గులాబీ జెండా

# సంక్షేమమే ఎజెండా

లోపలి పేజీల్లో

- గత పథకాల అమలు.. కొత్త హామీలు
- అద్భుతంగా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో
- సబ్బండవర్గాల నుంచి సానుకూలత
- ఎన్నికల హామీలను వెల్లడించిన కేసీఆర్
- అభాగ్యులకు పింఛన్ భారీగా పెంపుదల

**సకల జనుల సంక్షేమమే** లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ మూడోసారి మ్యానిఫెస్టోను ప్రకటించింది. మిగిలిన రాజకీయ పార్టీల కన్నా ముందుగానే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ బాస్ తాజాగా సబ్బండవర్గాలకు మేలు చేసే విధంగా రూపొందించిన మ్యానిఫెస్టోను ఆదివారం ప్రకటించారు. మహిళలకు భృతి, సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపు ఒకటేమిటి అనేక పథకాల సమాహారంతో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల హామీలు ఆకర్షిస్తున్నాయి. గతంలో చెప్పినవే కాకుండా చెప్పనివి సైతం అమలు చేసి మానవీయ పాలనకు నిదర్శంగా నిలిచారు. అందరికీ మేలు చేసే విధంగా రూపొందించిన మ్యానిఫెస్టోను ప్రకటించడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం సంబురాలు వెల్లువెత్తాయి. పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకొని సంబురాలు నిర్వహించారు.

–నిజామాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)


రుద్రూర్ మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

